అయోధ్య రామ మందిరంలో పూజలు

ఉత్తరప్రదేశ్‌లోని అయోధ్య రామమందిరంలో బాల రాముడిని(రామ్‌లల్లా)ను మాజీ మంత్రి, ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి, జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ శంభీపూర్‌రాజులు శనివారం కలిసి దర్శించుకున్నారు. *– మేడ్చల్, ఏప్రిల్6 నమస్తే తెలంగాణ)*

తాగునీటి కష్టాలు రానివ్వం..

జవహర్‌నగర్, ఏప్రిల్ 6: జవహర్‌నగర్‌లో తాగునీటి కష్టాలు రానివ్వమని, సమస్య ఉంటే టోల్ ఫ్రీ కి ఫోన్ చేయండని కమిషనర్ తాజ్ మోహన్‌రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు కార్పొరేషన్‌లోని 28డివిజన్‌లలో వేసవి దృష్ట నీటి ఎద్దడి రాకుండా ఇప్పటికే ముందస్తు చర్యలు తీసుకున్నామని పేర్కొన్నారు. నీటి సమస్య ఉంటే టోల్ ఫ్రీ నెంబర్ 9502458449కు కాల్ చేయాలని తెలిపారు.

పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు.. ప్రతిపాదనలు రూపొందించాలి

అధికారులకు కలెక్టర్ గౌతమ్ ఆదేశం

మేడ్చల్ కలెక్టరేట్, ఏప్రిల్ 6: అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీతో పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రతిపాదనలు రూపొందించి, అందజేయాలని జిల్లా కలెక్టర్ గౌతమ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం వీసీ మీటింగ్ హాల్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మౌలిక వసతులు అవసరమైన పాఠశాలలను సందర్శించి, నిర్వహించాల్సిన పనుల తుది ప్రతిపాదనలను రూపొందించాలని ఇంజినీరింగ్ అధికారులకు సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో తాగునీటి సౌకర్యం, తరగతి గదులు, టాయిలెట్ మరమ్మతులు, బాలికలకు అదనపు టాయిలెట్ల నిర్మాణం, విద్యుత్ సౌకర్యం, పెయింటింగ్ తదితర వసతుల పనుల వ్యయ అంచనాలను త్వరగా పూర్తి చేయాలన్నారు. ఈ సందర్భంగా ఏఏ పాఠశాలలో ఏఏ పనులు చేపట్టాలో సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో డీఈవో విజయకుమారి, డీఆర్‌డీఏ సాంబశివరావు, మెప్మా అధికారి అనిల్, ఆర్ అండ్ బీ ఈఈ శ్రీనివాస్, ఇంజినీరింగ్ అధికారులు రవీంద్ర రాజు, బుగ్గయ్య, దుర్గా ప్రసాద్ పాల్గొన్నారు.

అధికారుల సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ గౌతమ్

ప్రజల ఆరోగ్య పరిరక్షణకు కృషి : ఎమ్మెల్యే మర్రి

శ్రీధర్‌కు చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

మల్కాజిగిరి, ఏప్రిల్ 6 : ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసం కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. శనివారం బోయిన్‌పల్లిలోని క్యాంప్ కార్యాలయంలో మౌలాలి డివిజన్ మారుతీనగర్‌కు చెందిన డీ. శ్రీధర్ అనారోగ్యంతో ప్రైవేటు దవాఖానలో చికిత్స కోసం సీఎం రిలీఫ్ ఫండ్ రూ.1.50లక్షల పత్రాలను ఎమ్మెల్యే అందజేశారు. ఈ కార్యక్రమంలో మహేష్ తదితరులు పాల్గొన్నారు.

జనజాతరకు..

జవహర్‌నగర్, ఏప్రిల్ 6: తుక్కుగూడలో శనివారం కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన జనజాతరకు జవహర్‌నగర్ నేతలు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లెపూల శ్రీకాంత్‌యాదవ్ ఆధ్వర్యంలో తరలి వెళ్లారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు వినయ్‌కుమార్, కోటేశ్‌గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించని సమావేశం ఎందుకు..?

మండల సమావేశంలో ఎంపీటీసీల ఆవేదన

మండల పరిషత్ సర్వ సభ్య సమావేశంలో పాల్గొన్న అధికారులు

శామీర్‌పేట, ఏప్రిల్ 6: సమస్యలు పరిష్కారం కానప్పుడు సమావేశాలు ఎందుకని ఎంపీటీసీలు ఆవేదన వ్యక్తం చేశారు. శామీర్‌పేట మండల పరిషత్ కార్యాలయంలో శనివారం సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశానికి హాజరైన సభ్యులు అసహనానికి లోనయ్యారు. ప్రజలచే ఎన్ను కోబడ్డామన్న మాటే తప్ప ప్రజలకు ఎలాంటి మేలు చేయలేకపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామ పంచాయతీల్లో గుర్తింపు లేక తమ ఉనికికే ప్రమాదంగా మారిందన్నారు. 3 నెలలకు ఒక్కసారి నిర్వహించే ఈ సమావేశంలో నైనా ప్రజా సమస్యలకు పరిష్కారాలు కావాలని కోరితే ఏ ఒక్క అధికారి పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఎంపీటీసీలు సమస్యలు, వారి ప్రశ్నలకు సమాధానాలు దొకనప్పుడు ఎంపీటీసీ వ్యవస్థ ఎందుకని ,పనికిరాని ఈ వ్యవస్థను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఎల్లూబాయిబాబు, జడ్పీటీసీ అనితలాలయ్య, ఎంపీడీవో మమతభాయి, తహసీల్దార్ యాదగిరిరెడ్డి, మిషన్ భగీరథ డీఈ అర్చన, వైస్ ఎంపీపీ సుజాత, ఎంపీటీసీలు, అధికారులు పాల్గొన్నారు.

చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

నోమా బస్‌స్టాప్ వద్ద చలివేంద్రం ప్రారంభం

మల్లాపూర్, ఏప్రిల్ 6: మల్లాపూర్ డివిజన్ నోమా బస్‌స్టాప్ వద్ద స్వర్గీయ ముస్కె సరస్వతియాదవ్ జ్ఞాపకార్థం ముస్కె రాజ మౌలియాదవ్ కుటుంబ సభ్యులు ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని శనివారం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్లు పన్నాల దేవేందర్‌రెడ్డి, జె. ప్రభుదాస్‌లతో కలిసి ప్రారంభించారు.

ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు అంజయ్య, జి. శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు మహేశ్‌కుమార్, అనిల్, వాసుగౌడ్, కృష్ణ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

VISION P.G. COLLEGE
Approved by AICTE New Delhi & Affiliated to O.U
R.N.S. Colony, Boduppal, Hyderabad
Ph: 8522057645, visionmba10@gmail.com
Applications are invited from the qualified candidates for the post of
PRINCIPAL, PROFESSORS, ASSOCIATE PROFESSORS, ASSISTANT PROFESSORS, LECTURERS & MBA COURSES
Qualification, Experience & Salary as per AICTE Norms
Application along with Photo Copies of Certificates, 2 Passport Size
Photographs should be sent by
Sd/- Secretary

మాట్లాడుతున్న సుధాకర్‌రెడ్డి

వర్క్‌షాప్‌లో రెసిడెన్సియల్ కళాశాల విద్యార్థులు

ఘట్‌కేసర్,ఏప్రిల్6: మీడియాలో తప్పుడు సమాచారాన్ని ఎదుర్కోవడంపై అమెరికన్ కార్నర్ హైదరాబాద్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఒక రోజు వర్క్‌షాప్‌లో ఘట్‌కేసర్ మండలం అంకుశాపూర్‌లోని ఇబ్రహీంపట్నం రెసిడెన్సియల్ కళాశాలకు చెందిన 50 మంది విద్యార్థులు పాల్గొన్నారు.టైమ్స్‌ఆఫ్ ఇండియా పరిశోధన ఎడిటర్ సుధాకర్‌రెడ్డి ఉడుముల ఈ వర్క్‌షాప్‌లో పాల్గొని డిజిటల్ యుగంలో తప్పుడు సమాచారాన్ని ఎలా ఎదుర్కోవడంపై వివరించారు.వాస్తవ పరిశీలన కంటెంట్,క్లిష్టమైన విశ్లేషన ప్రాముఖ్యతను ఈ సందర్భంగా విద్యార్థులకు వివరించారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రాధిక,విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలి

మల్కాజిగిరి, ఏప్రిల్ 6: పోటీ ప్రపంచంలో విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలని కరస్పాండెంట్ డాక్టర్ మంచాల శ్రీనివాస్ సూచించారు. శనివారం మల్కాజిగిరిలోని ముదిరాజ్ భవన్‌లో కృష్ణవేణి టాలెంట్ స్కూల్ విద్యార్థుల గ్రాడ్యుయేషన్ డే నిర్వహించారు. విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు సభికులను అలరించాయి. ఈకార్యక్రమంలో ప్రిన్సిపాల్ హారిక పాల్గొన్నారు.

ప్రపంచ ఆరోగ్య దినోత్సవ శుభాకాంక్షలు
ARE YOU SUFFERING FROM HEARING LOSS?
We have Solution
HELEN KELLER'S HEARING & SPEECH CLINIC
(A Unit of Helen Keller's Institute)
Sri Colony, R.K. Puram, Neredmet, Sec'bad - 56.,
Ph: 040-27111050/70, 7989868112

శ్రమ, కృషితోనే ఉన్నత భవిష్యత్ సాధ్యం

కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మల్లారెడ్డి

మేడ్చల్, ఏప్రిల్ 5: శ్రమ, కృషితోనే ఉన్నత భవిష్యత్ సాధ్యమవుతుందని ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి అన్నారు. శుక్రవారం రాత్రి గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ కండ్లకోయలోని సీఎంఆర్ ఐటీ వార్షికోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే మల్లారెడ్డి హాజరయ్యారు. అనంతరం చదువులో ప్రతిభ చూపిన విద్యార్థులు బహుమతులను ప్రదానం చేశారు. విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆహూతులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో సీఎంఆర్ విద్యా సంస్థల కార్యదర్శి గోపాల్ రెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ జంగా రెడ్డి, సీఎంఆర్ సెట్ ప్రిన్సిపాల్ నారాయణ, హెచ్‌వోడీలు, అధ్యాపకులు పాల్గొన్నారు.

సీఎంఆర్ టెక్నికల్ క్యాంపస్‌లో

కండ్లకోయలోని సీఎంఆర్ టెక్నికల్ క్యాంపస్‌లో శనివారం అజురా 2కే24 పేరుతో సాంకేతిక సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జేఎన్‌టీయూహెచ్ ఈసీఈ ప్రొఫెసర్ సత్యసావిత్రి మాట్లాడుతూ ప్రతి ఏటా కళాశాలలో ఇలాంటి సదస్సు నిర్వహించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో భాగంగా నాన్ టెక్నికల్ ఈవెంట్స్‌ను నిర్వహించారు. కార్యక్రమంలో సీఎంఆర్ విద్యా సంస్థల కార్యదర్శి చామకూర గోపాల్ రెడ్డి, ప్రిన్సిపాల్ వీఏ నారాయణ, కన్వీనర్ నాగరాజు, కో కన్వీనర్ ప్రసాద్, దేవదాస్, హెచ్‌వోడీలు, డీన్లు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

జాతీయ స్థాయిలో ప్రతిభ చాటిన అనురాగ్ విద్యార్థులు

ఘట్‌కేసర్ మండలం వెంకటాపురం పరిధిలోని అనురాగ్ యూనివర్సిటీ విద్యార్థులు జాతీయ స్థాయి పోటీల్లో ఉత్తమ ప్రతిభను కనబర్చారు. హైదరాబాద్‌లోని ఐఐటీ పోర్జ్ పూర్వవిద్యార్థి నిర్వహించిన కెరీర్ కార్పొరేట్ ఫెస్ట్‌లో అనురాగ్ యూనివర్సిటీలో కంప్యూటర్ సైన్స్,ఇంజినీరింగ్ చదువుతున్న విద్యార్థులు అచ్యుత్, అభిలాష్‌రెడ్డి,సందీప్,శ్రవణి,సాయి నిఖిల్‌రెడ్డి పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబర్చి నగదు బహుమతులను అందుకున్నారు. ఈ సందర్భంగా యూనివర్సిటీ సీఎస్ఈ డీన్ ప్రొఫెసర్ జి.విష్ణుమూర్తి, ప్రొఫెసర్ విజయకుమార్ విద్యార్థులను అభినందించారు. *– ఘట్‌కేసర్,ఏప్రిల్ 6*

శ్రీ నికేతన్ హైస్కూల్‌లో గ్రాడ్యుయేషన్ డే

మల్లాపూర్ డివిజన్ అన్నపూర్ణకాలనీలోని శ్రీ నికేతన్ హైస్కూల్‌లో శనివారం గ్రాడ్యుయేషన్ డేను హెచ్.ఎం. కరస్పాండెంట్ నర్సింహ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యూకేజీ పూర్తి చేసుకున్న విద్యార్థులకు సర్టిఫికెట్లను అందజేశారు. ఇన్‌చార్జి లావణ్య వర్మ, ఉపాధ్యాయులు భాగ్య, శాంతి పాల్గొన్నారు. *– మల్లాపూర్, ఏప్రిల్ 6*

మహిళల స్వయం ఉపాధికి 'లర్నింగ్ స్పేస్' చేయూత

బోడుప్పల్, ఏప్రిల్6: మహిళల ఆర్థిక స్వావలంబన, స్వయం ఉపాధికి లర్నింగ్ స్పేస్ ఫౌండేషన్ ఎంతో కృషిచేస్తుందని 21వ డివిజన్ కార్పొరేటర్ భూక్యా సుమన్‌నాయక్ అన్నారు. శనివారం డివిజన్ పరిధి ఈస్ట్ బాలాజీహిల్స్ కాలనీలో లర్నింగ్ స్పేస్ ఫౌండేషన్ సహకారంతో 5నెలలుగా కుట్టుమిషన్ శిక్షణ నేర్చుకున్న మహిళలకు ఆయన శనివారం సర్టిఫికెట్లు అందజేశారు. కార్యక్రమంలో లర్నింగ్ స్పేస్ ఫౌండేషన్ ఫౌండర్ కౌముది, కాలనీవాసులు ఎలుగొండయ్య, నరేందర్‌రెడ్డి, విజయలక్ష్మీ, శ్రీదేవి, శ్రీనివాస్, శ్రీలక్ష్మీ, దుర్గ మహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ జెండా ఆవిష్కరణ..

రామంతాపూర్,ఎప్రిల్ 6: బీజేపీ పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవాన్ని రామంతాపూర్, హబ్సిగూడ డివిజన్లలో బీజేపీ కార్యకర్తలు, నాయకులు శనివారం ఘనంగా నిర్వహించారు. రామంతాపూర్‌లోని పలు ప్రాంతాల్లో మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్, కార్పొరేటర్లు బండారు శ్రీవాణి వెంకట్ రావు, కక్కిరేణి చేతన హరీశ్ లు బీజేపీ జండాను ఎగుర వేశారు. కార్యక్రమంలో నాయకులు రాజేశ్వర్‌రావు,జగదీశ్ పాల్గొన్నారు.

- మల్లాపూర్: బీజేపీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని మీర్‌పేట్ హెచ్‌బీకాలనీ డివిజన్ కృష్ణానగర్ కాలనీలో జిల్లా బీజేపీ అధికార ప్రతినిధి మునిగంటి రామ్‌ప్రదీప్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం ఎస్సీ మోర్చా కన్వీనర్ టి. లింగం, డివిజన్ అధ్యక్షుడు దేవేందర్, మురళీచారి, హరికృష్ణ పాల్గొన్నారు.
- మేడ్చల్, ఏప్రిల్ 6: బీజేపీ ఆవిర్భావ దినోత్సవాన్ని శనివారం మేడ్చల్ పట్టణంలోని ఆ పార్టీ నేతలు నిర్వహించారు. ఈ సందర్భంగా వివేకానంద కూడలికి సమీపంలో పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో నాయకులు జకాట ప్రేమ్‌దాస్, శ్రీకాంత్, జగన్ గౌడ్, ప్రభాకర్ పాల్గొన్నారు.

అలరించిన కూచిపూడి నృత్యం..

రామంతాపూర్, ఏప్రిల్ 6: ఉప్పల్ మినీ శిల్పారామంలో శనివారం విశ్వప్రభ బృందంచే కూచిపూడి నృత్యం ఎంతగానో అలరించింది. కస్తూరి తిలకం , గురు బ్రహ్మ, గజానన, అంగికం, భవనం, వినాయక కౌతం, కొలువైతినా, జతి స్వరం, కృష్ణ, కలయసఖీ, బ్రహ్మాంజలి, దశావతార, తదితర కీర్తనలు అలరించాయి. కార్యక్రమంలో విదిష, సాన్విక, యువిన, ప్రణవి, లక్ష్మిప్రియా, వసుధ, సంజన, రుచిక, సహస్ర, శ్రీహిత, వైష్ణవి, కృతి, నిత్య పాల్గొన్నారు.

ప్రతిభతోనే ఉద్యోగాలు సొంతం

మేడ్చల్, ఏప్రిల్ 6: ప్రతిభ ఉంటే ఉద్యోగాల కోసం ఎదురుచూడాల్సిన అవసరం లేదని గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ మైసమ్మగూడలోని సెయింట్ పీటర్స్ ఇంజినీరింగ్ కళాశాల కార్యదర్శి టీవీ రెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీలత అన్నారు. కళాశాలలో శనివారం ప్లేస్‌మెంట్ సక్సెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ఏడాది 700 మందికి పై చిలుకు విద్యార్థులు ఉద్యోగాలు సాధించారని అన్నారు. ఆన్‌లైన్‌లో సర్టిఫికెట్ కోర్సులు చేయడం వల్ల నాన్ టెక్నికల్ బ్రాంచ్ విద్యార్థులు కూడా ఉద్యోగాలు సాధించారన్నారు. నైపుణ్యాలు పెంపొందించుకోవడం వల్లే 700 మందికి పైగా విద్యార్థులు మంచి ప్యాకేజీలతో ప్లేస్‌మెంట్ సాధించారన్నారు. విద్యార్థులు అకాడమిక్ కోర్సులతో పాటు సమాంతరంగా అనుబంధ కోర్సులు చేసి, అవకాశం పెంపొందించేందుకు తగిన మార్గదర్శకత్వం అందించామని తెలిపారు. ఈ సదర్భంగా ప్లేస్‌మెంట్ సాధించిన విద్యార్థులకు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గుగూల్ డిజిటల్ మార్కెటింగ్ స్ట్రాటజిస్ట్ అభినవ్ ర్యాకల, జీఏసీ డిజిటల్ ప్రైవేట్ లిమిటెడ్ హెచ్ఆర్ మేనేజర్ సుధా, కళాశాల చైర్మన్ బాలా రెడ్డి, అకాడమిక్ డైరెక్టర్ సరోజా రెడ్డి, ఏవో అనురాగ్ రెడ్డి, పీఆర్‌వో రవి సుధాకర్, ప్లేస్‌మెంట్ అధికారి శ్రీకాంత్, హెచ్‌వోడీలు, అధ్యాపకులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

గుగూల్ డిజిటల్ మార్కెటింగ్ స్ట్రాటజిస్ట్ అభినవ్ ర్యాకలను సన్మానిస్తున్న కార్యదర్శి టీవీ రెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీలత

పని మానేసిన బాలుడికి యజమాని వేధింపులు

ఘట్‌కేసర్,ఏప్రిల్6: పనికి రావడం లేదని ఓ బాలుడిని యజమాని వేధింపులకు గురి చేస్తున్న ఘటన ఘట్‌కేసర్‌లో ఆలస్యంగా వెలుగు చూసింది.పోలీసుల కథనం ప్రకారం.. బీహార్ రాష్ట్రనికి చెందిన ఓ బాలుడు తల్లిదండ్రులతో కలిసి ఘట్‌కేసర్‌లో నివాసం ఉంటున్నాడు.పాఠశాలకు సెలవు ఉన్న రోజుల్లో ఘట్‌కేసర్‌లోని ఓ దుకాణంలో పనికి వెళ్తున్నాడు.

గత ఫిబ్రవరి నుంచి పనికి వెళ్లడం మానేసిన బాలుడిని సదరు దుకాణ యజమాని రఫీ, అతని స్నేహితుడు ఇతియాజ్‌తో కలిసి ఫిబ్రవరి 21న కొండాపూర్‌లోని ఓ సిమ్మింగ్‌పూల్‌కు తీసుకెళ్లి నీళ్లలో ముంచుతూ చిత్ర హింసలకు గురి చేశారని బాలుడు పోలీసులు చెప్పాడు. ఈ విషయం ఎవరికైనా చెబితే పంపుతామని బాలుడిని వారు బెదిరించారు. బాలుడి తల్లిదండ్రులు ఆలస్యంగా పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

రేవంత్‌రెడ్డికి కండ్లు నెత్తికెక్కాయ్

చర్లపల్లి, ఏప్రిల్ 6: కేంద్ర ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమం, అభివృద్ధిని చూసి బీజేపీకి ఓటెయ్యాలని మాజీ మంత్రి, మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గం బీజేపీ అభ్యర్థి ఈటల రాజేందర్ పేర్కొన్నారు. చర్లపల్లి పారిశ్రామికవాడలోని సీఐఏ ఆడిటోరియంలో చర్లపల్లి ఐలా చైర్మన్ జక్కా రోషిరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన పారిశ్రామికవేత్తల ఆత్మీయ సమ్మేళనంలో మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గం బీజేపీ అభ్యర్థి ఈటల రాజేందర్ పాల్గొన్నారు. అనంతరం చర్లపల్లి రైల్వే టెర్మినల్‌ను ఈటెల సందర్శించారు. రైల్వే టెర్మినల్ పనులను ఆయన పరిశీలించి పనులను వేగంగా పూర్తి చేసిన అందుబాటులోకి తీసుకురావాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో టీఐఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు సుధీర్‌రెడ్డి, ఐలా కారదర్శి వెంకటేశ్వర్ రెడ్డి, చర్లపల్లి పారిశ్రామికవేత్తల సంఘం ఐదు ఫేజ్‌ల అధ్యక్షులు మనోహర్‌రాజు, గోవింద్ రెడ్డి, మియ్యాపురం రమేశ్, నాగారం మున్సిపల్ చైర్మన్ చంద్రారెడ్డి, నందంగౌడ్, పారిశ్రామికవేత్తలు జలేందర్‌రెడ్డి, గోపాల్‌రావు, హనుమాన్‌ప్రసాద్, విశ్వేశ్వర్‌రావు, ఆనంద్, మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్.ప్రభాకర్, రైల్వే బోర్డు సభ్యులు నర్సింగ్‌రావు, నాథం, లక్ష్మణ్‌గౌడ్, వెంకులు, నాయకులు శ్రీనివాస్, సురేందర్‌గౌడ్, మోహన్‌రెడ్డి, ప్రభాకర్, ఆనంద్‌గౌడ్, హరినాయక్, సహదేవ్‌గౌడ్, రాంబాబు, నాగమణి పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న బీజేపీ అభ్యర్థి ఈటల రాజేందర్

అభివృద్ధి చేస్తా..ఓటెయ్యండి

నేరేడ్‌మెట్, ఏప్రిల్ 6:గౌతంనగర్ డివిజన్ రైల్వేస్టేషన్ వాకర్స్‌తో శనివారం మల్కాజిగిరి బీజేపీ ఎంపీ అభ్యర్థి ఈటల రాజేందర్ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఈటల మాట్లాడుతూ గతంలో రేవంత్‌రెడ్డిని మల్కాజిగిరి ఎంపీగా గెలిపిస్తే పదవిని అనుభవించి ఐదుసార్లు కూడా నియోజకవర్గాన్ని పట్టించుకున్న దాఖలాలు లేవని అన్నారు. అంతేకాదు మూడు నెలల్లో సీఎం రేవంత్ రెడ్డి కండ్లు నెత్తికి ఎక్కాయన్నారు. మంచి మనస్సుతో బీజేపీని ఆశీర్వదించి ఓటు వేసి తనను గెలిపిస్తే నియోజవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం మాజీ అధ్యక్షుడు భానుప్రకాష్, జిల్లా వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ ముదిరాజ్, నరహరితేజ, వాసంశెట్టి శ్రీనివాస్, లక్ష్మన్, మడిపడిగె జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

PUBLIC NOTICE
The general public hereby informed that my client, Miss VARSHA PRAKASH YOGI D/o. Sri. Prakash Yogi, is intending to purchase the below mentioned Schedule of the property from SRI. PIPPALA GAJENDRA RAJ ANAND NAIDU S/o. Sri. P.S. Krishna Rao, and my client has paid an advance towards part sale consideration. All persons having any claim, objection, right etc., against to or in respect of the said property or any part thereof by way of inheritance, mortgage, sale, exchange, gift, liens, lease, charge, trust, maintenance, possession, easement or otherwise howsoever are hereby required to make the same known in writing with connected documents, to the undersigned at the address given below within a period of 7 (SEVEN) days from the date of publication hereof failing which the sale will be completed without reference to such claims, and the same if any will be deemed to have been waived.
SCHEDULE OF THE PROPERTY
All that the Residential Plot bearing No. 30, admeasuring 295.00 Sq. Yds or 246.62 Sq. Mtrs in Survey Nos. 496, 497 and 499 Part, situated at Nayakranti Nagar, within the limits of GHMC, Kapra Circle and Mandal, Medchal - Malkajgiri District, Telangana State and bounded by: Boundaries: NORTH: Plot No. 29, SOUTH : Plot No. 31, EAST: House on Plot No. 27, WEST: 25'-0" Wide Road.
Place: Hyderabad,
Date :05-04-2024
Sd/- G.DURGA PRASAD M.B.A., B.L., I.R.P.M. Advocate
Plot No.308, Street No.8-N, Bhavani Nagar, Kapra, ECIL Post, Hyderabad -62.
Cell : 9849708498.